మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# రక్తదానం - ప్రాణదానము

## జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



రక్త దాతలకు ధ్రువపత్రాలు ఇస్తున్న జడ్పి చైర్మన్ సరిత

**గద్వాల ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** రక్తదానం, ప్రాణధానంతో సమానమని జడ్పి చైర్మన్ సరిత అన్నారు. ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గద్వాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంతో జుడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని, యువత రక్తదానానికి ముంతుకు రావాలని ఆమె కోరారు. పలుపురు విద్యార్థులు యువత రక్తదారం చేశారని రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా ఉంటామని, మానం చేసే రక్తదానంతో ఇతరుల ప్రాణాలు నిలబడుతాయని తెలిపారు. విద్యార్థులు రక్తదానం పై అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం దాదాపు 15, 20 సార్ల రక్తదానం చేసిన బ్లడ్ డోనార్స్, యువతను ధరూర్ రవి, రామకృష్ణ, మునీర్, శ్రీనివాసులు మహరాజ్, అభినందిస్తూ శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రాలను సరితమ్మ చేతులు మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, మధుసూధన్ బాబు, అమరావాయి కృష్ణా రెడ్డి, మాజీ సింగిల్ విండో చూర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, డి.ఆర్, శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, కపట్రల వెంకట్రాములు, జమ్మిచేడు ఆనంద్ ఓబులోనిపల్లి పరుశ, ఈశ్వర్ వెంకటేష్ నాయుడు, లక్షణ, పోస్ట్ వెంకట్రాములు, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, క్రెప్ప, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, ల్యాబ్ టెక్నిషన్ నరేష్, వెంకటేశ్వర రెడ్డి బిఆర్ఓ రాకేష్, రాజు, ఖాజా పాష తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికుల నిరసన సమ్మె..

**కార్మికులపై దురుసుగా మాట్లాడిన సూపర్డెంట్...!**
**విచారణ పేరుతో ఆగిన జీతాలు...!**
**కార్మికుల ఆకలి గోసలు పట్టించుకోని అధికారులు**



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులు

**వనపర్తి ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఉదయం విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు యూనియన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా అందనీ జీతాలు కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుధ్య కార్మికుల స్థితి గతులను తెలుసుకున్న ఆయన కార్మికుల ముందస్తు బడ్జెట్ రిలీజ్ చేయడం జరిగింది. కానీ ఇక్కడ ఉన్న అంబియన్స్ ఏజెన్సీ పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించకుండా మభ్య పెడుతోంది కరోనా కాలంలో ప్రాణాలకు లెక్కచేయకుండా పారిశుధ్య కార్మికులు పనిచేయడం జరిగింది ప్రభుత్వం 60 జీఓ సవరించి 15,600 జీతం, 323 పిఎఫ్, 484 ఈఎస్ఐ చెల్లించాలని డీఎంఈ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఉన్న కాంట్రాక్టర్ కార్మికుల పొట్ట కొడుతున్నారు. మేం ఎప్పుడు ధర్నా చేస్తామంటే, 500 పెంచుకుంటూ వస్తున్నారు. 10,500 నుంచి 11,000 రూపాయలు పెంచి ఇస్తున్నారు మేం తిరిగి ధర్నాకు కూర్చుంటే 11,000 నుంచి 11500 ఇవ్వడం మొదలు పెట్టారు శుక్రవారం నాడు ధర్నాకు దిగడంతో రాష్ట్రంలో ఎక్కడ లేదు మసి పూసిన మారడు కాయల మాట్లాడుతున్నారు. దాదాపు గత మూడు నెలలుగా గడుస్తుంది విచారణ పేరుమీద ఆసుపత్రి అకౌంట్లో డబ్బులు ఉన్న ఇవ్వకుండా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి ధర్నా చేస్తున్న 11 గంటల వరకు ఎవరు అధికారులు స్పందించకపోవడంతో అధికారులు వచ్చి మా యొక్క వేతనాలు చెల్లిస్తాం అని హామీ ఇచ్చే దాకా సమ్మె విరమించమని ఆయన డిమాండ్ చేశారు.

**జీతాల సమస్య**

### 3 రోజుల్లో పరిష్కరిస్తాం...!

జిల్లా సూపర్డెంట్ అధికారి మాట్లాడుతూ గతంలో అధికారుల నిర్లక్ష్యం వహించారు. నేను మార్చిలో సూపర్డెంట్ గా వచ్చిన తర్వాత నా దృష్టికి కాంట్రాక్టర్ అవకతవకలం మీద నా దృష్టికి తీసుకొచ్చారు దానిమీద కాలెక్టర్ వారి ఆదేశాలతో విచారణ చేపట్టాం మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలో కార్మికుల సమస్య తీరుస్తాం.

*- డాక్టర్ రంగారావు*
*జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ వనపర్తి*



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకుడు సురేష్

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్

**పెండింగు ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్లు, తాహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**




వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**మహబూబ్‌నగర్ బ్యూరో , గద్వాల ప్రతినిధి ,వనపర్తి ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త:** పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు. సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగు ధరణి దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం పెండింగులో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తాహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగులో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగు ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్‌సైట్ సంబంధించి జిఎల్ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తాహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల, తాహసిల్దార్ల స్థాయిలలో వివిధ దశలలో పెండింగులో ఉన్నట్లు, పెండింగు ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తూ మండల స్థాయిలో తాహసిల్దార్లు పెండింగు దరఖాస్తులు పది రోజుల్లో పరిష్కరించేలా రోజు వారీగా విభజించుకుని పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఉదయం క్షేత్రస్థాయిలో వెరిఫై చేయాలని, అదనపు సమయం కేటాయించి పెండింగు దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి మండలంలోని తాహసిల్దార్ , ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలో పెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తుల పెండింగు ఏదశలో ఉంది. దరఖాస్తు దారులకు తెలపాలని అన్నారు. మెరిట్ ఆధారంగా దరఖాస్తులు పరిష్కరించాలని, రిపోర్టులు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఆర్డిఓ నవీన్ అన్ని మండలాల తాహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి జూన్ 14 ప్రతినిధి:** పెండింగులో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదు నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ధరణిలో పెండింగు దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసి వీడియో కాన్ఫరెన్సు హాల్లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, తహసీల్దార్లుతో కలిసి వీసీలో పాల్గొన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నారు అని కమిషనర్ అడగగా కలెక్టర్ స్పందిస్తూ పెండింగులో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తహసిల్దార్లతో మాట్లాడుతూ ఇప్పటికే సంబంధిత తాహసిల్దార్ల లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగులో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేందుకు ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తారో తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. డాటి కరెక్షన్స్, మ్యుటేషన్, సక్సేషన్ లాంటి దరఖాస్తులు, ఎక్కువగా పెండింగులో ఉన్నాయని వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. తహసీల్దార్ల కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది సహకారంతో వారంలోగా ఆయా పెండింగు దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక ప్రకారంగా ముందుకెళ్తులన్నారు. ప్రజావాణికి వచ్చిన రెవెన్యూ ఫిర్యాదుల్లో 157 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వాటిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వారం రోజుల్లో ఆయా పెండింగు దరఖాస్తులను రోజు వారిగా ఎన్ని పరిష్కరించారో ప్రతిరోజు సాయంత్రం టెలికాన్ఫరెన్సు సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, ఏవో వీరభద్రప్ప, ఆయా మండలాల తాహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.







వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్‌లు జి.రవి నాయక్, సంతోష్, తేజస్ నందలాలల్ ,అదనపు కలెక్టర్‌లు జిల్లా అధికారులు

# భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారమందిస్తా..!!

**- భూత్పూర్ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి**







మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్,జూన్ 14,ప్రభాతవార్త :** కొత్తగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారమంది స్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు.మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక ఎవీఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన భూత్పూర్ మున్సిపాలిటీ 2024-25 బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో భూత్పూర్ మున్సిపాలిటీ అన్నింటిలో అగ్రగామిగా నిలిచిందని, అభివృద్ధిలో అనతికాలంలో జాతీయ స్థాయిలో అవార్డులు దక్కించుకోవడం సంతోషించతగ్గ విషయమని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అందరు సమైక్యంగా కృషిచేయాలన్నారు.ప్రస్తుతం మున్సిపల్ శాఖ సీఎం రేవంత్‌రెడ్డి చేతిలో ఉందని,సీఎంతో మాట్లాడి భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి వీలైనన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో కమిషనర్,మేనేజర్‌తో పాటు సిబ్బంధి సహకారం అందించారని, అందరి సహకారంతో కొత్తగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీకి జాతీయ - మిగతా3లో..



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు ఇతర అధికారులు

# నూతన కోర్టు భవన సముదాయానికి రూ.24 కోట్ల నిధులు..

**-మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం : జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్**



కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయమూర్తి డి.రాజేష్

**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నూతన కోర్టు భవన నిర్మాణానికి హైకోర్టు రూ.24కోట్ల నిధులు మంజూరు చేసినట్లు జడ్జీ తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలని, భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని ఈనాటి మొక్కలే ఆధారం అన్నారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, సీనియర్ సివిల్ జడ్జీ ఎ.శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జీ జె.కావ్య, బార్ అసోసియేషన్ ప్రధాన అధ్యక్షులు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాజు, వెంకట్‌రెడ్డి, న్యాయవాదులు లక్ష్మినారాయణ, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, రాంగోపాల్, జమీల్ తదితరులు ఉన్నారు.

# దరణి ఫిర్యాదులపై సమీక్ష ..

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి అన్ని శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దరణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసిల్దార్‌లు తమ లాగిన్‌లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహిసిల్దార్లను - మిగతా3లో..

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహసీల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని పలు రైస్ మిల్లులను శుక్రవారం తహసీల్దార్ ఇబ్రహీం తనిఖీ చేశారు. ప్రభుత్వం రైస్‌మిల్లుల యజమానులకు ఇచ్చిన ధాన్యం లెక్కలు, ప్రభుత్వానికి మిల్లుల యజమానులు కేటాయించాల్సిన సీఎంఆర్ బియ్యం గురించి తనిఖీలు నిర్వహించారు. నిబంధనల ప్రకారం మిల్లుల యజమానులు సకాలంలో బియ్యం కేటాయించాలని దానికి అనుగుణంగా కొన్ని మిల్లుల యజమానులు ప్రభుత్వానికి బియ్యం అందించారని తెలిపారు.ప్రధానంగా సీఎంఆర్ - మిగతా3లో..

# ఆసుపత్రిలో రక్త నిల్వలను పెంచుకోవాలి..

**- ప్రతి వ్యక్తి రక్తదానం చేయాలి : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి జిల్లాలో రక్తపు నిల్వలను పెంచుకోవాలని, ఆసుపత్రి బ్లడ్ బ్యాంకును మరింత బలోపేతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కెమిస్ట్రి అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ప్రారంభించారు.జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, రక్తదానం చేయడం ద్వారా మరొకరికి మేలు చేసిన వారవుతారని, రక్తదానం చేయడం ద్వారా ప్రాణదానం చేసిన వారవుతారని ఆయన తెలిపారు.రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలను పెంచుకోవాలని,బ్లడ్ బ్యాంకులకు మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి కూడా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.40 సార్లు రక్తదానం చేసిన శ్రీను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. రక్తదానం చేసిన యువకులను ప్రశంసిస్తూ కలెక్టర్ సర్టిఫికెట్లను అందజేశారు.50 యూనిట్ల రక్తాన్ని ఈ కార్యక్రమం ద్వారా సేకరించినట్లు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెట్ రఘు ఆసుపత్రిలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. రక్తదాన శిబిరా ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను ఆసుపత్రి ఆధ్వర్యంలో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, జిల్లా సూపరింటెండెంట్ రఘు, కెమిస్ట్రి డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయిబాబు, సెక్రటరి సురేష్‌బాబు,ట్రెజరర్ నాగరాజు, రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరి రమేష్‌రెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ అధికారి డాక్టర్ రోహిత్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



40 సార్లు రక్తదానం చేసిన శ్రీను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్

# గృహజ్యోతి పథకంపై అపోహలు వద్దు...

### -మైనార్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నిజామొద్దిన్



**కల్వకుర్తిటౌన్, జూన్ 14 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని మైనార్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నిజామొద్దిన్ పేర్కొన్నారు. సీఎం ప్రకటించినట్టుగానే రాష్ట్రంలో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల కోడ్ ఉన్నందు వలన కొంతమేర ఆలస్యమైందని, గృహజ్యోతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుందని, దీనిపై ఎవరు అపోహలు పడవద్దన్నారు. కొంత మందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికి వారికి జీరో బిల్లులు రాలేదని, అలాంటివారు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటికి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ ఏరియాకు చెందిన ప్రజలు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లుతో పాటు ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి మరోసారి ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### మైనారిటీ గురుకుల,పాఠశాల,కళాశాలల్లో

# టీచర్స్,లెక్చరర్స్ కోసం దరఖాస్తులు

**గద్వాల ప్రతినిధి,జున్ 14,ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మేనారిటిస్ గురుకుల పాఠశాల మరియు కళాశాలల యందు టీచర్స్, లెక్చరర్స్ కొరకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి యం.ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల గురుకుల పాఠశాల యందు పిజిటి ఇంగ్లీష్, టిజిటి సైన్స్ పోస్టులకు అలంపూర్ మండలం ఉండవెల్లి నందు తెలంగాణ మైనార్టీస్ గురుకుల పాఠశాల టిజిటి గణితం, కళాశాల యందు జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ , ఆర్ట్ అండ్ క్రాఫ్టు పోస్టులకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు ఈ నెల 22 వ తేది లోగా దరఖాస్తులను జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ గద్వాల్ నందు సమర్పించగలరని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8099059007 సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

### స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణపరిమితి

# పెంచి రైతులకు కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి

**వీపనగండ్ల జూన్14 ప్రభాతవార్త:**వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబి) ముందు శుక్రవారం నాడు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగింది కావున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు



కొత్త రుణాలు ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు వర్తించే విధంగా వెంటనే మాఫీ చేయాలని కోరారు కొత్త రుణాలు ఇవ్వని కారణంగా రైతులు ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకొని ఇబ్బందులకు గురవుతున్నారు అందుకని ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని వెంటనే అమలు చేస్తూ వెంటనే కొత్త రుణాలు అందరికీ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు అనంతరం ఐఓబి మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, రామన్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకట్‌స్వామి, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన జిహెచ్‌ఎంలకు సన్మానం...!


**వనపర్తి ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** స్కూల్ అసిస్టెంట్ నుంచి జిహెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను గురువారం రాత్రి టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిహెచ్‌ఎంగా పదోన్నతి పొందిన బి.నరేందర్, బి. శ్రీనివాసులు, టి. హనుమంతు, శాంతన్న, పి.శంకర్ గౌడ్ లును శాలువాతో గనంగా




సన్మానం చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్,డి కృష్ణయ్య మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి పదోన్నతి, బదిలీలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని , విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు హమీద్ , కే జ్యోతి, అరుణ , బి వెంకటేష్ ,పి శ్రీనివాస్ గౌడ్, ఎన్ చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్, జి మురళి జి. కృష్ణయ్య, భగవంతు, ఎం వెంకటేష్, ఎం. కృష్ణయ్య, శ్రీ రామ్, సూరయ్య, అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల బల్దియాలో చెత్త పన్నును రద్దు చేసిన చైర్మన్

**గద్వాల్ ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో చెత్త పన్నుకు మున్సిపల్ చైర్మన్ కేశవ్ శుక్రవారం బ్రేక్ వేశారు. ఇక నుండి గద్వాల పట్టణ ప్రజలకు చెత్త పన్నును తొలగిస్తున్నట్లు ఆయన విలేకరుల సమావేశంలో చైర్మన్ బిఎస్ కేశవ్ తెలిపారు. పాత పద్ధతిలోనే చెత్త సేకరణ ఉంటుందన్నారు. చెత్త ప్రైవేటీకరణ పై ప్రభుత్వ ఆదేశాలు మాత్రమే అమలు చేశామని చైర్మన్ తెలిపారు.




గద్వాల పట్టణ ప్రజలకు చైర్మన్ బీఎస్ కేశవ్ క్షమాపణ తెలిపారు. మున్సిపల్ పట్టణంలోని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారిస్తాం అన్నారు.

### పిల్లలను పాఠశాలలకు

# పంపే బాధ్యత తల్లిదండ్రులదే

### కాంగ్రెస్ నాయకుడు పోతురాజు సోమనాద్రి

**ఇటిక్యాల జూన్ 14 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలను పంపి పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా మంచి విద్యను అందించాలని కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొం



డేరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్లు తల్లిదండ్రులు గ్రామ ప్రజలతో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలలో పున: ప్రారంభం కావడంతో పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ఏకరూప దుస్తుల పంపిణీ అలాగే పార్టీ పుస్తకాల పంపిణీ



కొండేరు గ్రామంలో చిన్నారులకు
అక్షరభ్యాసం చేయించిన కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు

ఎంతమంది విద్యార్థులకు పంపిణీ చేశారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ పాషా, ఉదయ్‌కిరణ్, స్థానిక గ్రామ నాయకులు బీచుపల్లి జాకీర్, సిరాజ్ మీర్జా, తిమ్మప్ప గౌడ్, లక్ష్మన్న, ఖాజావలి, శాలన్న, ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# జోగులాంబ మాత ఆశీస్సులతోనే ఎంపీగా గెలిచాను : ఎంపీ అరుణ

### మొక్కులు చెల్లించుకున్న ఎంపీ డీకే అరుణమ్మ

### ఎంపీ ని సన్మానించిన బిజెపి నాయకులు

**అలంపూర్ జూన్ 14 ప్రభాతవార్త:** జోగులాంబ మాత ఆశీస్సులతోనే తాను ఎంపీగా గెలిచానని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని ప్రముఖ ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ క్షేత్రాన్ని ఆమె దర్శించుకున్నారు. ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీకే అరుణమ్మ మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం విజయం సాధించారు. విజయం అనంతరం మొదటిసారిగా జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆమె తెలిపారు. ముందుగా క్షేత్రంలోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో గణపతి, బ్రహ్మేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు చేశారు. ఆలయ అధికారులు సాదర స్వాగతం అమ్మవారి దర్శనానికి వచ్చిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో



అమ్మవారి సన్నిధిలో పూజల్లో పాల్గొన్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

మంగళవాయిద్యాలతో సాదరస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పురేందర్, అర్చకులు ఆనంద్ శర్మ, నాయకులు బండల వెంకట్రాముడు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

అనంతరం స్థానిక వడ్డేపల్లి బిజెపి నాయకులు ఎంపీ అరుణమ్మను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం బొకే ఇచ్చి ఆమెకి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సంజీవరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### ఐజ ఎస్ఐ పై చర్య తీసుకోవాలని

# కోర్టు విధులు బహిష్కరణ చేసిన న్యాయవాదులు

**గద్వాల ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాదుల శుక్రవారం కోర్ట్ విధులను బహిష్కరించారు. సివిల్ వివాదంలో తలదూర్చడంతో పాటు ప్రశ్నించిన న్యాయవాది ఇ. సురేష్ గౌడ్ ను దుర్భాషలాడి, బెదిరింపులకు దిగిన అయిజ ఎస్ఐ విజయ్ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు ఆందోళన చెప్పట్టారు. అందులో భాగంగా జిలాల న్యాయస్థాన సముదాయ ప్రధాన గేటు ముందు కొద్ది సేపు తమ నిరసనమ వ్యక్తం చేస్తూ ఎస్ఐ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి గద్వాల డీఎస్పీ సత్య నారాయణకు వినతిపత్రం సమర్పించారు. అంతకన్నా ముందు కోర్ట్ విధులను బహ్కిరించి



ఎస్ఐ పై డిఎస్పీ కి ఫిర్యాదు చేసిన న్యాయవాదులు



కోర్టు విధులు బహిష్కరించిన గద్వాల న్యాయవాదులు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుష పాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ నాయక్ వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రఘురామి రెడ్డి మాట్లాడుతూ అయిజ పోలిస్ స్టేషన్ తో పాటు జిల్లాలో ఉన్న దాదాపు అన్ని పోలిస్ స్టేషన్లలో ఎస్ఐలు సివిల్ తగాతాల్లో తలదూర్చతున్నారన్నారు. పోలిసులకు సివిల్ తగాదాల్లో తలదూర్చవద్దని అత్యున్నత, ఉన్నత న్యాయస్థానాలతో పాటు ఉన్నతాధికారులు ఎన్ని మార్లు చెప్పిన కింది స్థాయిలో ఈ ఉత్తర్వులు అమలు కావడం లేదన్నారు. పైగా ప్రశ్నించిన పౌరులను భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజమొహిసుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపురం షఫీవుల్లాతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ కాలువ నిర్మించాలి

### సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) కార్యదర్శి కె.రాజన్న డిమాండ్

**అమరచింత జూన్ 14 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 3,4,8,9 వార్డులకు సంబంధించిన ప్రజలు రోగాల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు తహసిల్దార్ కార్యాలయం నుండి మోసట్ల వరకు అండర్ డ్రైనేజీ కాల్వ నిర్మించాలని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) కార్యదర్శి కె రాజన్న డిమాండ్ చేశారు శుక్రవారం అమరచింత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ఊర చెరువు కాలువ నుండి ఆయా వార్డులలో మురికి నీరు రావడం వల్ల పూడిక తీసిన మురికినీరు నిల్వ ఉండడం వల్ల ఈగలు దోమలు విపరీంగా పెరిగాయని కాలిని ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగి లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తక్షణమే అధికారులు అండర్ డ్రైనేజీ కాల్వ పనులు ప్రారంభించాలని ఆయన మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సమావేశంలో అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులను తీర్మానం చేస్తామని చెప్పిన గురువారం కౌన్సిల్ సమావేశంలో అండర్ డ్రైనేజ్ కాలువ పనుల ను కౌన్సిల్లో చర్చించకపోవడం చాలా బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సమావేశంలో అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణం పై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఆయా కాలినివాసుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని ఆయన మున్సిపల్ అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రసాద్, కాలనీవాసులు ఎస్ నారాయణ, మహేందర్ జి పాల్గొన్నారు.



అమరచింత మున్సిపల్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న
సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) కార్యదర్శి, రాజన్న

# డీఈఓ కి వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు

**గద్వాల ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్, పాఠశాలల యాజమానులు పాఠ్యపుస్తకాలు , నోట్‌బుక్స్, స్కూల్ డ్రస్సులు, అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు శుక్రవారం డిఈఓ కు ఫిర్యాదు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు యూనిఫామ్స్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ యాజమాన్యులు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అమ్ముతున్నారు. జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ పాటశాలలను సీజ్ చేయాలని డిమాండు చేశారు. జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తు, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చర్యలు తీసుకోకుండా విద్యాశాఖధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. పాఠశాలలో నర్సరీ నుండి వేలకు, వేలు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. విద్యాఅంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు యూనిఫాం, పేర మరో రకంగా దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. పాఠశాలలకు హస్టల్స్ అనుమతి లేకున్నా నిర్వహిస్తున్నారు అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజులు దోపిడిని అరికట్టి, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనుపల్లి రంగస్వామి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు హరీష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహేశ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజర్ ప్రవీణ్, నవీన్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# ఎం ఆర్ పి ఎస్ పోరాటాలతో పెరిగిన పెన్షన్

**ఆత్మకూర్ జూన్ 14 ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ పోరాటాల ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం జరిగిందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా నాయకులు అద్యపాక లక్ష్మణ్ అన్నారు శుక్రవారం అయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలను ముందుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ను కలిసి వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచాలంటూ విజ్ఞప్తి చేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా ఉన్నప్పటికి 6000 పెన్షన్ చేస్తానని హామీ ఇచ్చారని ఆ మేరకు నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాద్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు వికలాంగులకు 6000 పెన్షన్ పెంచడం జరిగిందని రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ చేస్తున్నటువంటి ఆందోళన కార్యక్రమాలకు ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న నారా చంద్రబాబు నాయుడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్నటువంటి ఏబిసిడి వర్గీకరణకు రాజ్యాంగబద్ధమైన చట్టబద్ధత కల్పించి వర్గీకకరణ తక్షణమే చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**కల్వకుర్తిరూరల్, జూన్ 14 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఇటీవల కర్నాటి లక్ష్మమ్మ మృతి చెందినది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం సమకూర్చగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు బీరయ్య, రంగారెడ్డి, మహేంద్రం, మల్లయ్య, శ్రీశైలం, సత్యం, యాదయ్య, నరసింహ, బాలస్వామి, రమేష్, ఎముక రాము, శ్రీశైలం, నితిన్, అబి తదితరులు ఉన్నారు.

### ఈనెల 18న వర్కింగ్ జర్నలిస్టుకో

### ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నిక

**గద్వాల ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ జర్నలిస్టు ఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ఈనెల 14న జారీ చేశామని, ఈనెల 18న గద్వాల జిల్లా ప్రజా పరిషత్ సమా వేశపు హాలు పాత ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలతో కూడిన ఎన్నికల షెడ్యూల్ జడ్పి కార్యాలయం నోటీసు బోర్డులో అతికించినట్లు ఆయన పేర్కొన్నారు.

### కౌన్సిల్ సమావేశంలో

### పాలన అంశాలపై పలు తీర్మాణాలు...

### - మున్సిపల్ చైర్మన్ సత్యం



**కల్వకుర్తి,జూన్14 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ సంఘం ద్వారా చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై, సమస్యలపై సుదీర్ఘంగంగా కౌన్సిల్‌సభ్యులతో కలిసి చర్చించారు. ముఖ్యంగా పరిపాలన పరమైన అవసరమైన పనుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై పలు తీర్మాణాలు చేశారు. పారిశుధ్యం వాహనాలకు ఇంధనం ఖర్చు, పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, రాబోవు వర్షాకాలంలో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి కార్యచరణ రూపొందించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అసిస్టెంట్ ఇంజనీరు, మేనేజర్, టీపీఓ తదితరులు ఉన్నారు.

### టాపర్లకు నగదు

### పారితోషకాలు పంపిణీ

**మల్దకల్ జూన్ 14 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ పత్రిక ) మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల స్థాయి పదవ తరగతి టాపర్లకు నగదు పారితోషకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని



నిర్వాహకులు విధ్యాప్రదాత శేషంపల్లి నరసింహులు తెలిపారు. మండల స్థాయిలోని పదో తరగతి మండల టాపర్ కు మొదటి బహుమతి భానుప్రియ 9.0 పాల్వాయి ఎనిమిది వేలు, భారతి 9.0 అమరవాయి ఎనిమిది వేలు, మూడో బహుమతి జి మౌలిక 8.8 కేటీబీవీ మల్దకల్ 5000, నాలుగో బహుమతి బూడిది వాణిశ్రీ 8.7 మల్దకల్ 5000 రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని మండల స్థాయి టాపర్లు విద్యార్థులు ఉపాధ్యాయులు, జిహెచ్‌ఎంలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# భూత్పూర్‌లో డ్రైడే..!!

**భూత్పూర్,జూన్ 14,ప్రభాతవార్త :** ప్రతీ శుక్రవారం భూత్పూర్ ఆసుపత్రి వైద్యులు,ఉద్యోగులు,సిబ్బంధి నిర్వహించే డ్రైడేలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొని పారిశుద్ధ్యపనులను పరిశీలించారు.పలు వార్డులలో పర్యటించి దగ్గరుండి ఇంటి ముందర నిల్వఉంచిన నీటిని పారవేయించారు.పాత సామాన్లు,టైర్లు,వాడిన కొబ్బరి బొండాలను తన సిబ్బంధితో తొలగింపజేసి డీడీటీ చల్లించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివా స్‌రెడ్డి,భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్ ఓ అయూబ్‌ఖాన్,హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు ఇతర ఆరోగ్య సిబ్బంధి పాల్గొన్నారు.





డ్రైడే సందర్భంగా పలు వార్డులలో పర్యటిస్తు దగ్గరుండి పిచ్‌కారీ చేయిస్తున్న చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

## దరణి ఫిర్యాదులపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారంలు ఆర్డిఓకు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డిఓ లాగిన్ కు పంపించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీఓ లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీఓ పద్మావతి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహసీల్దార్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆలట్‌మెంట్ అందులో ప్రభుత్వానికి ఇప్పటి వరకు ఎంత బియ్యం పెటారు, ఆ వివరాలు అడిగి రికార్డులను పరిశీలించారు. రైస్ మిల్లుల యజమానులు నిబంధనల ప్రకారంమిల్లులను నడపాలని, లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అతిక్రమిస్తేచర్యలుతప్పవనిక్రిమినల్‌కేసులు చేస్తామని హెచ్చరించారు.

## భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారమందిస్తా..!!

మొదటి పేజీ తరువాయి భాగం..

స్థాయిలో మంచి గుర్తింపుతో పాటు అవార్డు దక్కడంలో తన వంతు పాత్ర పోషించానని అన్నారు. సమావేశంలో మేనేజర్ అశోక్‌రెడ్డి 2024-25 బడ్జెట్ అంచనా వ్యయ ఆదాయాలను సభ్యులకు చదివి వినిపించారు. 2023-24 ఆర్థికసంవత్సరానికి మున్సిపాలిటీ వార్షిక సాధారణ బడ్జెట్ రు.669.49 లక్షలుకాగా, ఇందులో పన్న రాబడి రు.260.82లక్షలు, పన్నులేతర రాబడి రు.408.67లక్షలు, సాధారణ, కాపిటల్‌ఆదాయాల మొత్తం రు.1680.49 లుగా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి మిగులు బడ్జెట్ రు.3.09లక్షలుగా అంచనా రూపొందించారు. పొరుగు సేవల ఉద్యోగుల జీతభత్యాలకు రు.128 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులకు రు.90.20లక్షలు, విద్యుత్ చార్జీలకు రు.31లక్షలు, పదిశాతం నిధులను హరితహారం పనులకు రు.67లక్షలు, దార్టడి వ్యయాలకు రు.366.2లక్షలు, ఇతర నిర్వహణ ఖర్చులకు రు.249.6లక్షలు కేటాయించారు. అన్ని పద్దులు పోను మిగిలిన మున్సిపాలిటీ సొంత నిధులతో 1/3వంతు నిధులు రు.20లక్షలు మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు కేటాయించారు. ఇదేవిధంగా2023-24 సవరణ అంచనా ఖర్చురు.626లక్షలు, 1-4-2024నాటికి ప్రారంభ నిల్వ రు.127.40లక్షలు, 2024-25 సంవత్సరంలో అంచాన ఆదాయం 669.49లక్షలు మొత్తం రు.796.89 లక్షలుగా అంచనా వేశారు. 2024-25లో అంచనా ఖర్చురు.792,80లక్షలు కాగా, 31-03-2025 నాటికి మిగులు బడ్జెట్ రు.3.09లక్షలు, 2024, 2025 అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యయాలు రు.960.00లక్షలుగా బడ్జెట్ అంచనా రూపొందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు బాలకోటి, రామృష్ణ, సూర్యకళ, నాగమ్మ, తైసిన్ ఫాతిమా, కృష్ణవేణి, వసంతలతో పాటు కోఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, మల్లమ్మ, అమ్రిన్ తదితరులతో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఇతర ఉద్యోగులు, సిబ్బంధి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ నార్లకంటి పాండు మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కల్వకుర్తి సగర సంఘం ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పడకంటి వివేకానంద, వావిలాల భీమయ్య, రాజు, విష్ణు, యాదయ్య, రాఘవేందర్, యాదగిరి, సురేష్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



ఎంపీతో కలిసి పూజలో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి

**కొత్తకోట జూన్14 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం అప్పారాల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు అయ్యగారి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మతో కలిసి గద్వాల్ జిల్లా అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని దర్శించుకున్నారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా డికే అరుణమ్మ గెలవడం పట్ల ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు అయ్యగారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ముందుగా ఆలయంలో అర్చకులు ఎంపీ అరుణమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు



**కల్వకుర్తి, జూన్14 ప్రభాతవార్త:** చారకొండ మండలంలో శుక్రవారం కల్వకుర్తి ఎక్సైజ్‌శాఖ, జిల్లా టాస్క్‌ఫోర్స్ శాఖ సంయుక్తంగా గుడుంబా స్థానాలపై మెరుపు దాడులు నిర్వహించారు. చారకొండ మండల కేంద్రంలోని శివారులో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 600 లీటర్ల బెల్లం పానకం, 40 కిలోల స్పటికం, 10 లీటర్ల ముడి సరుకులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ అరుణ మాట్లాడుతూ గుడుంబా తయారీని ప్రొత్సహించిన, విక్రయించిన వారిపై చట్టరీత్య చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. గుడుంబా తయారీ వల్ల ఎన్నో కుటుంబాలు, జీవితాలు నాశనమై రోడ్డున పడుతున్నాయని, దాని వల్లఎన్నో అనర్ధాలు తప్ప ప్రయోజనం లేదని పేర్కొన్నారు. గుడుంబా విక్రయిస్తూ తయారు చేస్తూ పట్టుబడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, రెండోసారి పట్టుబడితే వారిపై లక్షల్లో జరిమానాలు విధించడంతో పాటు జైలు శిక్షలు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వివేక్, సిరాజ్, మహేష్, పరుశరాం, స్థానిక ఎస్ఐ రాజశేఖర్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## అనుమానస్పద స్థితిలో చెంచు యువకుడు మృతి

**అచ్చంపేట, జూన్ 14 ప్రభాతవార్త:** నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో చెంచు యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న రాంపూర్ చెంచుపెంటకు చెందిన చిగుర్ల పెద్ద బయన్న లింగమ్మ దంపతుల మొదటి కుమారుడు రాముడు (18) ఈ నెల 11న తమ్ముడుతో కలిసి పెంట సమీపంలో ఉన్న అడవిలోకి బహిర్భుమికి వెళ్లారు. నీళ్ల తీసుకొని రావాలని తమ్ముడికి చెప్పి తమ్ముడిని పంపించి రాముడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

# ఎంఎల్‌సి, ఎంపి ఎన్నికల ఫలితాల సమీక్షా

◆60 లక్షల సైన్యం ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఎవ్వరూ ఏమీ చేయలేరు: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

◆బిఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తాం: రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్



కొత్తగా ఎన్నికైనా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి జూన్ 14 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఎం.ఎల్.సి, ఎం.పి ఎన్నికల ఫలితాల సమీక్షా సమావేశం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల ఫలితాల సమీక్షా సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశములో నిరంజన్‌రెడ్డి, రావులచంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్‌సి నవీన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు తెలంగాణపై హక్కులపై విషం నూరిపోస్తాడు హైదారాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా చేసే కుట్ర జరుగుతుంది.

**60 లక్షల సైన్యం ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఎవ్వరూ ఏమీ చేయలేరు: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి...** మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటాం అని అన్నారు. తెలంగాణ ఆత్మతో ముడిపడిన సంబంధం బిఆర్ఎస్ పార్టీది అని దాని ఎవ్వరూ విడదీయలేరని అన్నారు. తెలంగాణపై అదృశ్య శక్తులు (చంద్రబాబు) ప్రభావం ఉంటుంది అని అందుకే నీటిపారుదల కార్యదర్శిగా తెలంగాణ వ్యతిరేక శక్తి అదిత్యాదాస్‌ని రేవంత్ రెడ్డి నియమించారని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి వైఫల్యాలు ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల మద్దతు కూడగట్టాలని అన్నారు. ఫలితాలతో నిరాశ చెందకుండా రెట్టించిన ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఎన్నికల్లో ఓటమి.. రాజకీయ పార్టీల మనుగడకు ముందడుగు: రావుల చంద్రశేఖర్‌రెడ్డి...** అభివృద్ధిపై కెసిఆర్ నిరంజన్‌రెడ్డి శ్రద్ధ పెట్టడం వల్ల పార్టీ కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం నియోజకవర్గాన్ని ఎంతో అభి వృద్ధి చేసిన నిరంజన్ రెడ్డి మరోసారి ఎం.ఎల్.ఎ కావలసిన అవసరం ఉంది అని, బిఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తా మని అన్నారు.



హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు

**అమరవీరుల త్యాగం కంటే అక్షింతలు ముఖ్యమైనాయి: ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

ఎన్నికల ఓటమితో నేను నిరాశ చెందలేదని కెసిఆర్ ఆశీషులు లక్షలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తల బలంతో ప్రజలకోసం పోరాటం చేస్తానని అనానరు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా రాజకీయ పార్టీలు బలపడి ప్రజల మన్ననలు పొంది ఓటింగ్ శాతం పెంచుకోవాలని అన్నారు. ఓటమితో ఇంట్లో కూర్చోకుండా విజయం కోసం సుదీర్ఘ ప్రతిపక్ష పాత్ర పోషించాలని తప్పక విజయం సాధిస్తామని అన్నారు. అమరుల త్యాగం గుర్తు చేసుకొని తెలంగాణ ప్రయెజనాలు హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు పోరాట స్ఫూర్తికి, ఆత్మస్థైర్యాన్ని కి నిదర్శనం ఎమ్మెల్యే గెలుపు ఎమ్మెల్యే మేఘారెడ్డి బిఆర్ఎస్ పార్టీని దూషించడం మానుకోవాలి నవీన్ రెడ్డి ఎమ్మెల్యే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర చాల ఉన్నతమైందరని అభివృద్ధి కొట్లాడి సాదించుకోవచ్చని అన్నారు నేటికి బిఆర్ఎస్ నిధులలో కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టుకోస్తుందని వారు చేసింది ఏమి లేదని అన్నారు రాబోవు కాలంలో సమిష్టి కృషితో స్థానిక సంస్థలలో విజయం సాధిస్తామని అన్నారు. ఇట్టి సమావేశానికి అన్ని మండలాల, అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చివారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు రాజవరప్రసాద్, ఇబ్రహీం, నాగం తిరుపతి రెడ్డి, అభిలాష్ రావు, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ బి లక్ష్మయ్య, పిరమేష్‌గౌడ్ ఎం.పి.పిలు కృష్ణానాయక్, సేనాపతి, మునన్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జెడ్పిటిసిలు రఘునాథ్‌రెడ్డి, భీమన్న, సమ్యానాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మమారెడ్డి, పార్టీఅధ్యక్షులు వనంరాములు, వేణు, రాళ్ళ కృష్ణయ్య, మాణిక్యం, తిరుపతయ్య, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, ఉంగ్లమ్ అలేఖ్య తిరుమల్, గంధం పరంజ్యోతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘువర్ధన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, నరేష్, మహేశ్వర్ రెడ్డి, సూర్యవంశం గిరి, కార్తీక్, సునీల్ వాల్మీకి పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

◆జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య



**గద్వాల ప్రతినిధి జున్14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని జడ్పి చైర్మన్ ప్రజలను కోరారు. గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహాన్నికి పూలమాలలు వేసినంతరం విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సరిత మాట్లాడుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని సరిత పిలుపునిచ్చారు. అనుభవజ్ఞులైన, క్వాలిఫైన, క్వాలిఫైడ్ టీచర్లచే విద్యా బోధన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా చదువు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూధన్ బాబు, మాజీ మార్కెటన యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిఈఓ ఇందిరా, ఎంఇఓ సురేష్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వెంకట నర్సయ్య, హంపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ నరహరి గౌడ్, పూడూర్ ఈశ్వర్, డిటిడిసి నర్సింహులు, పాపి రెడ్డి, అక్బర్ బాషా, భాస్కర్ రెడ్డి, జమ్మిచెడు ఆనంద్, వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, బ్రాహ్మేశ్వర్ రెడ్డి, లక్ష్మణ, రాము రాఘురామి రెడ్డి, అబ్దుల్, కృష్ణా మూర్తి, ఆనంద్ గౌడ్, ఈశ్వర్, ఓబులోనిపల్లి పరుశ, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, అంగనవాడీ టీచర్లు కే.రేణుక దేవి. వై. రేణుక దేవి, ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫారీద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

టీఎంసిడబ్ల్యూయు (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. రమేష్



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

**రేవల్లి జూన్14 ప్రభాతవార్త:** రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు బకాయిలు(పెండింగ్లో) ఉన్ననాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, (ఏఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ డిమాండ్ చేవారు. శుక్రవారం రేవల్లి సిహెచ్‌సి కార్మికులతో కలిసి ఆయన ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందేశ్‌కి కలిసి ఆయన ఆసుపత్రి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ సందేశ్‌కి జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఆరు నెలల బిల్లులకు సంబంధించిన ప్రభుత్వ చెక్కులు తీసుకొని కేవలం రెండు నెలలు మాత్రమే వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఎన్ని పర్యాయాలు అడిగిన వేతనాల చెల్లింపులు తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా పిఎఫ్‌ఈఎస్ఐలో భారీ అక్రమాలకు పాల్పడుతున్నారనిఅన్నారు. వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేకసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని అన్నారు. కార్మికులకు ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని అన్నారు. కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ వెంట ఆసుపత్రి కార్మికులు సిద్దు, నిరంజమ్మ, వెంకటమ్మ, ఆషాభీ, జహీరా బేగం, నారాయణమ్మ, లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యం ద్వారా మెరుగైన ఫలితాలు

-షియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హకీం సయ్యద్ అంజద్

**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** హోమియో వైద్యం ద్వారా మెరుగైన ఫలితాలు లభిస్తాయని షియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హకీం సయ్యద్ అంజద్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని అబుబకర్ ఫంక్షన్‌హాల్‌లో ఉచిత హోమియో చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమియో చికిత్స శిబిరానికి నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్‌బృంగి ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హకీం సయ్యద్ అంజద్ మాట్లాడుతూ హోమియో వైద్యం ద్వారా శాస్త్రీయ విధానంలో మొకల్లా నొప్పులను పూర్తిగా నయం చేయవచ్చునన్నారు. నరాల బలహీనత, సంతానలేమి, వెన్నెముక, మెడ నొప్పులకు హోమియోపతి ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు లేని వైద్యం అందించవచ్చునన్నారు. షియా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అంబులెన్స్ సేవలు అందిస్తున్నానని గుర్తు చేశారు. అనంతరం షియా ఫౌండేషన్ చైర్మన్‌డాక్టర్ హకీంసయ్యద్ అంజద్‌ను బాలాజీసింగ్, ఆనంద్ కుమార్‌లు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీవిజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు కటిక రామస్వామి, బాలు, తదితరులు ఉన్నారు.

## 2.1 కిలోల గంజాయి పట్టివేత

మహిళను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు

కేసు నమేదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ సీఐ విప్లవరెడ్డి వెల్లడి



**బాలానగర్ జూన్ 14 ప్రభాతవార్త:** గంజాయి మత్తుకు యువత జీవితాలు భలి అవుతున్నాయి. గంజాయి మహమ్మారి బాలానగర్ మండలానికి సైతం విస్తరిస్తోంది విస్తు గొలిసే విషయాలు ఏంటంటే గంజీయి మత్తులో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన కలిగిస్తున్న అంశం మండలంలో ఇంత పెద్ద ఎత్తున గంజాయి వ్యాపారం జరుగుతున్న అధికార యంత్రాంగానికి మాత్రం మత్తు వదలడం లేదనే విమర్శలు వస్తున్నాయి. గంజాయి వ్యాపారస్తులు పారిశ్రామిక వాడలను, పరిశ్రమలలో పనిచేసే కార్మికులను టార్గెట్ చేసుకొని తయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. చిన్న వయసులోనే తమ బంగారు భవిష్యత్తులను సర్వ నాశనం చేసుకుంటుండడం ఆందోళన కలిగిస్తుందనీ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని ఉడిత్యాల, మాచారం గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఒక టీ కొట్టులో రహస్యంగా గంజాయిని విక్రయిస్తున్న ఓ మహిళకు ఎక్సైజ్ శాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎక్సైజ్ శాఖ సీఐ విప్లవ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బాలానగర్ మండల పరిధిలోని గుండెడన గ్రామపంచాయతీకీ చెందిన సభావాత్ లక్ష్మీ ఇంట్లో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో తమ సిబ్బందితో తనిఖీలు చేయగా 2 కిలోల 100 గ్రాముల గంజాయి లభ్యమైందని, దీని విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని, కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని, గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ కేసులో ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన తెలిపారు. గంజాయి వ్యాపారం బాలానగర్ మండలంలో కొనసాగుతుండడం స్థానికంగా కలకల రేపింది. గుట్టు చప్పుడు కాకుండా ఎన్నాళ్ళ నుంచి ఈ దందా నడుస్తుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. చేతులు కాలాక అధికారులు ఆకులు పట్టుకుంటే ఏం ఫలితం ఉంటుదని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు యువత తమ చిన్నతనంలోనే గంజాయి మత్తుకు బానిస అయితే ఎంతో ప్రమాదకరమని, ఇంత పెద్ద విషయన్ని ప్రహుత్వం అధికార యంత్రాంగం సీరియస్ గా తీసుకోని ఉక్కుపాదం వెనుక ఎంతటి వారున్నా వదలకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి రూరల్, జూన్14 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటికి కౌన్సిలర్ షేక్ ఏజాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కౌన్సిలర్ ఏజాస్ జన్మదిన సందర్భంగా కూరగాయల మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగర్‌కర్నూల్ జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటి కౌన్సిలర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండె బ్రెయిన్, షుగర్, బీపీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. అంతకు ముందు ఏజాస్ జన్మదిన కేక్‌నుపురస్కరించుకొని బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతిరెడ్డిలు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మసూద్, బాలు, గోరటి శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, రామస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

## సర్వ సభ్య సమావేశాన్ని వాకౌట్ చేసిన వైస్ ఎంపీపీ



ధరూర్ సర్వసభ్య సమావేశం నుండి వాకౌట్ చేస్తున్న బిఆర్ఎస్ వైస్ ఎంపిపి

**గద్వాల ప్రతినిధి జూన్14 ప్రభాతవార్త:** ధరూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నజుమున్నిస బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంను మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి వాకౌట్ చేయడం జరిగింది. గ్యారెంటీలు అమలు చేయని ప్రభుత్వ పాలనలో ఏమి ఉందని ప్రజల అభివృద్ధి పై మాట్లాడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని వైస్ ఎంపీపీ విమర్శించడం జరిగింది. ప్రభుత్వ తీరు చూస్తుంటే గ్యారెంటీలు గెలుపు కోసమే అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంది. గ్రామీణ అభివృద్ధి పూర్తిగా దౌర్భాగ్యంగా మారిందన్నారు. పంచాయితీ కార్యదర్శులు, సొంత పైసలు పెట్టుకుని పని చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలోరావడం చాలా దురదృష్టకరం అన్నారు. కాబట్టి సర్వ సభ్య సమావేశం ప్రజల అవసరాలు అభివృద్ధిపై మాట్లాడే సమావేశం కానీ ఈ సమావేశంలో ప్రజల అవసరాలు అభివృద్ధి గురించి మాట్లాడదానికి ప్రభుత్వం ఏ పనులు చేయలేదు. కాబట్టి ప్రజల అవసరాలు తీర్చలేని సమావేశం శుద్ధదండగని బీఆర్ఎస్ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నామని వైస్ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలతో కలిసి సమావేశం నుంచి బయటికి వెళ్లడం జరిగింది.

## యువత క్రీడలపై ఆసక్తి కనబర్చాలి

-జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్



**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఫైనల్‌లో బాలాజీ బుల్స్, చీమర్ల చాలెంజర్స్ జట్లు తలపడగా బాలాజీ బుల్స్ జట్టు విజయం సాధించి విన్నర్‌గా నిలిచారు. క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకలకు హజరైన జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డి హజరై విన్నర్‌గా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారయణరెడ్డి సమకూర్చిన రూ.1లక్ష నగదు, రన్నర్ జట్టుకు కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు కాయితీ ఆశాదీప్‌రెడ్డి సమకూర్చిన రూ.50వేల నగదు, తృతీయ స్థానంలో నిలిచిన ఎస్ఎస్ ఇన్‌ఫ్రా జట్టుకుఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలునాయక్, జమ్ముల శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, కేఎల్‌పీనిర్వాహకులు నాగేష్, జహీర్, హరికిషన్, శ్రీనివాసులు, మూర్తి, రామాంజనేయులు, బాలు, అనిల తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు సర్వనాశనం



**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** గంజాయిలాంటి మాదక ద్రవ్యాలతో జీవితాలు సర్వనాశనం అవుతాయని చారకొండ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎక్సైజ్‌శాఖ, జిల్లా టాస్క్‌ఫోర్స్ శాఖ అధికారులు సంయుక్తంగా కమ్యూనిటీ పోలిసింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐరాజశేఖర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను సరఫరా చేసిన వారిపై, తీసుకున్న వారిపైకఠిన చర్యలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని, బయట తిరగకుండా చూసుకో వాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. వెంచర్లలో, నిర్మానుష్య ప్రదేశా ల్లో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల సరఫరా గురించి ఏమైన సమాచారమందితే పోలీస్ శాఖకు లేదా 100కు డయల్ చేసి సమాచార మివ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వివేక్, సిరాజ్, మహేష్, నరియా, పరుశరాం, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ అరుణ, కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డి, ఆయా శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విప్లవ పోరాటాలకు స్ఫూర్తి చేగువేరా : సిపిఐ

**వనపర్తి టౌన్ జూన్ ప్రభాతవార్త:** ప్రపంచంలో విప్లవ పోరాటాలకు స్ఫూర్తి చేగువేరా అని సిపిఐ, ఏఐటియూసీ నాయకులు కీర్తించారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో పార్టీ ఆధ్వర్యంలో చేగువేరా 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసి జిల్లా అద్యక్షులు కే శ్రీరామ్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాటాడారు, క్యూబాలో విప్లవం జయప్రదం చేసిన ఆయన ప్రపంచమంతా పెట్టుబడిదారీ వ్యవస్థ కూల్చి సమ సమాజాన్ని స్థాపించాలన్న సంకల్పంతో మంత్రి పదవిని వదిలేశారన్నారు. ప్రపంచంలో యువతకు ఆయన స్ఫూర్తి అన్నారు. ఆయన చిత్రం కలిగిన దుస్తులు వస్తువులకు ప్రపంచంలో ఆయన చిత్రం కలిగిన దుస్తులు వస్తువులపై యువతకు క్రేజ్ ఇప్పటికే ఉందంటే యువతపై ఆయన ప్రభావం అర్థమవుతుందన్నారు. చేగవేరా ఆశయ సాధన కోసం పోరాడాలి అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పి కళావతమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, డివిజన్ కార్యదర్శి వంశీ, సిపిఐ నాయకులు చిన్న వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, మోహన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరు ఎస్సై సస్పెండ్



ఎస్సై శ్రీనివాసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** ఊట్కూరు మండలం చిన్నపొర్లలో భూతగాదాల కారణంగా జరిగిన దాడిలో ఒకరు మృతి చెందారు. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన ఊట్కూరు ఎస్సై బీ శ్రీనివాసులును సస్పెండ్ చేసినట్లు ఎస్పీ యోగేష్‌గౌతమ్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలు కాపాడడంతో నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డాతల్లీ మృతి



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్14, ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్య కారణంగా కడుపులో బిడ్డ పరిస్థితి విషమించి తల్లిబిడ్డా మృతి చెందారని ఆరోపిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని వనితా దవాఖాన ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఊట్కూరు మండలానికి చెందిన సమీనా బేగం (28)మక్తల్‌లో కారు మెకానిక్‌గా పని చేస్తున్న అంజద్‌తో సమారు ఆరుఏండ్ల కింద వివాహం జరిగింది. వివాహం అనంతరం రెండు సీజేరియన్లలో కుమారుడు, కూతురు జన్మించారు. కొద్ది రోజులకే అనార్యోగం కారణంగా వీరిలో ఒకరు మృతి చెందారు. సమీర మరలా గర్భం దాల్చగా సాదారణ పరక్షలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని వనితా దవాఖానకు వచ్చారు. దవాఖాన నుంచి బైక్ పై ఇంటికి వెళ్తుం డగా మార్గమధ్యంలో కింద పడడంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా మరలా దవాఖానకు రాగా కడుపులో బిడ్డ బాగానే ఉందని ఇబ్బంది ఏమీ లేదని వైద్యులు తెలిపారు. అప్పటికీ తనకు ఇబ్బందిగా ఉందని, కడుపులో కదలికలు లేనట్టు తెలుస్తుందని చెప్పినా లేదు బిడ్డబాగుందని చెప్పారు.మళ్లీ పరీక్షించిన వైద్యులు బిడ్డ చనిపోయాడని చెప్పడంతో బిడ్డనుఅయినా తీయండి తల్లిని క్షేమంగా కాపాడాలని వైద్యులను కోరినా నిర్లక్ష్యం వహిం చారని ఆరోపించారు. వైద్యం చేస్తామని చెప్పి తీరా డబ్బులు కట్టించుకొని చివరకు పరిస్థితి విషమించడంతో తల్లి కూడా మృతి చెందిందని ఆరోపించా రు.వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లిబిడ్డా మృతి చెందారని దవాఖాన ఎదుట కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు.

## క్రీడలకు ప్రాధాన్యం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూలై 3-6వరకు జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న యూనిక్స్ సన్‌రైస్ 10వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాడ్మింటర్ చాంపియన్‌షిప్-2024 కరపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను క్రీడల్లో నెంబర్ వన్‌గా నిలుపాలని కోరారు.క్రీడలకు,క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో జరిగే టోర్నమెంట్‌కు క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్యాంసుందర్,రవికుమార్,రాజశేఖర్,రవికుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 14, ప్రభాతవార్త:** చెస్‌లో జాతీయ స్థాయిలో సత్తాచాటాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. చేగువేరా 96వ జయంతిని పురస్కరించుకొని వీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందజేసి విజేతలను అభినందించారు. చెస్‌తో నాలెడ్జ్ పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం ఉంటుందని, విద్యార్థి దశ నుంచే రాణించేలా అవకాశాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వీకేర్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీన్‌కుమార్, కిరణ్, గోపాలకృష్ణ, దినేష్,రామకృష్ణ పాల్గొన్నారు.

## మున్నూరు శేఖర్‌రెడ్డి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న నర్వ మండల కేంద్రానికి చెందిన మున్నూరు శేఖర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ దవాఖానలో మార్చురీ వద్ద శేఖర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. మక్తల్ ఎమ్మెల్యే, ఎస్సై బెదిరింపులకే శేఖర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. శేఖర్‌రెడ్డి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్సై బెదిరింపుల వాస్తవమా.. కాదా తేలాల్సి ఉందన్నారు. శేఖర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆమె వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

# 95,930

# జీరో బిల్లులు

- 200యూనిట్ల లోపు బిల్లులకు ఉచిత విద్యుత్ వర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లాలో అమలుల్లోకి గృహజ్యోతి పథకం
- నూతన దరఖాస్తులపై నో క్లారిటీ..
- ఆందోళన చెందుతున్న వినియోగదారులు






జీరో బిల్లు అందజేస్తున్న బిల్ రీడర్ (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నది. ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ భీమా పథకం ప్రారంభించగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం కూడా ప్రారంభించింది, అయితే రాష్ట్ర వ్యాప్తంగా పథకం రెండు నెలల కిందే ప్రారంభమైనా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పథకం అమలులో ఆలస్యం జరిగింది. ఈనెల6తో ఎన్నికల కోడ్ ముగియడంతో పథకం అమలుపై దృష్టి సారించిన విద్యుత్ శాఖ అధికారులు ప్రజాపాలనలో చేసిన దరఖాస్తుల ఆధారంగా పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బిల్ మీటర్ రీడర్లు మీటర్ నెంబర్‌కు తెల్ల రేషన్ కార్డును అనుసంధానం చేయగా అధికారులు జీరో బిల్లులు అందజేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 2,39,399 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని,ప్రతి ఒక్కరూ బిల్‌రీడర్లకు తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. అన్ని జిల్లాలో అన్ని గ్రామాలకు జీరో బిల్లులు మంజూరు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎన్నికలకోడ్ కారణంగాకాస్త ఆలస్యంఅయిందని, ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత విద్యుత్ పథకానికి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి నిబంధన ఉన్నది. 200యూనిట్ల పథకం అమలు కావలంటే లబ్ధిదారులు తమ ఇంటి విద్యుత్ మీటరుకు తెల్ల రేషన్ కార్డు అనుసంధానం చేయించాలి. ఈమేరకు ఇప్పటికే ప్రజాపాలనలో చేసిన దరఖాస్తుల ఆధారంగా మీటర్లకు రేషన్ కార్డును అనుసంధానం చేశారు. ఒక ఇంటికి ఒకే మీటరుకు రేషన్ కార్డును లింక్ చేస్తారు. ఒకే ఇంట్లో ఒకరిపైనే రెండు మీటర్లు ఉన్నా ఒక్క మీటరుకే అనుసంధానం చేస్తారు. కమర్షియల్ మీటర్ ఉంటే పథకం వర్తించదు. ఒకటి డొమెస్టిక్, కమర్షియల్ రెండు ఉంటే డొమెస్టిక్ మీటరు రీడింగ్ 200యూనిట్ల లోపు ఉంటే పథకం వర్తిస్తుంది. అద్దెకున్న వారికి సైతం పథకం వర్తిసుంది. ఒక వేళ మీటరు రీడర్లు వచ్చినప్పుడు సమయానికి ఇంట్లో లేకుంటే తర్వాత అయినా లబ్ధిదారులు కరెంట్ బిల్, మీటరు నెంబర్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొని ఏఈ కార్యాలయానికి వెళ్తే అక్కడ అనుసంధానం చేస్తారు. పథకం అమలుకు ఎలాంటి సమయం నిబంధన లేదు. ఇది నిరంతర ప్రక్రియ అని అధికారులు చెబుతున్నారు.

**కొత్త దరఖాస్తులపై..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలోనే ప్రజాపాలన పేరుతో పథకాల అమలుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామం, వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో 200యూనిట్ల పథకానికి సంబంధించి ఆప్షన్ కూడా ఇచ్చారు. అదే ఫారంలో తెల్ల రేషన్ కార్డు, మీటర్ నెంబర్. ఆధార్ కార్డు నెంబర్ కూడా ఎంట్రీ చేసేందుకు అవకాశం ఇవ్వడంతో పథకం అమలుకు అడుగులు పడ్డాయని చెప్పవచ్చు. దరఖాస్తులో వచ్చిన డాటా ఆధారంగా మీటర్ నెంబర్‌కు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేశారు. అయితే ఇప్పటి వరకు బాగానే ఉన్నా కొత్త వారి విషయంలో మాత్రం అధికారులు క్లారిటీ ఇవ్వడం లేదు. ఇప్పటికే పథకం అమలుకాని వారు దరఖాస్తు చేసుకోవాలంటే ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీలో దరఖాస్తు చేయాలని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు కార్యాలయాలకు గృహలక్ష్మీ పథకం లాగిన్స్ ఇవ్వకపోవడంతో దిక్కుతోచక అయోమయంలో పడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని చెబుతున్నా అక్కడ దరఖాస్తులు మాత్రం తీసుకోడం లేదు.

### 99,008 జీరో బిల్లులు అందజేశాం..

మహబూబ్‌నగర్ జిల్లాలో గృహజ్యోతి పథకం కింద 95930 మీటర్లకు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు లింక్ చేశాం.వీరు 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తే ఉచిత పథకం అమలవుతున్నది. జీరో బీల్లులు అందజేస్తాం. గతంలో ప్రజాపాలనలో చేసిన దరఖాస్తుల ఆధారంగా మీటర్ నెంబర్లకు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్ లింక్ చేసిన 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి పథకం అమలు చేస్తున్నారు. కొత్తగా దరఖాస్తుల విషయంలో మా కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. కొత్తవారికి పథకం అమలు చేసేందుకు మాకు లాగిన్స్ ఇవ్వలేదు. ఇదే విష యాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ జి రవినాయక్, మా సీఎండీ దృష్టికి కూడా తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం.

- వెంకట రమేష్, ఎస్ఈ, మహబూబ్‌నగర్

## సర్కారు బడిలోనే సమగ్ర వికాసం

- తమ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఎస్సై - అభినందించిన ఉపాధ్యాయులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగుతున్నది. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని రామయ్యబౌలి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం చేయించి, సరస్వతీ పూజ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తమ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు కానిస్టేబుల్ కుర్వ తిరుమలేశ్, ఎస్సై రాణి తెలిపారు. తల్లిదండ్రులు పోలీస్ ఉద్యోగులు అయినప్పటికీ తమ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఈ సందర్భంగా వారిని అధికారులు, ఉపాధ్యా యులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలోనే




తన కుమారుడిని పాఠశాలలో చేర్పిస్తున్న ఎస్సై రాణి

నాణ్యమైన ఒత్తిడి లేని విద్య అందుతుందని, దీంతో విద్యార్థి సమగ్ర వికాసం జరగుతుందన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలోఏఎంవో దుంకుడు శ్రీనివాస్,సీఎంవో బాలుయాదవ్, ఎంఈవో జయశ్రీ,ఎస్‌డబ్ల్యూవో పాండు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ నాగమణి,హెచ్ఎం విజయ,ఉపాధ్యాయులుశిరిష,అర్చన పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత చేగువేరా..

- దివిటిపల్లి డబుల్ బెడ్రూంల వద్ద చేగువేరా జయంతిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** చేగువేరా స్ఫూర్తి ప్రదాతఅని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. దివిటిపల్లి డబుల్ బెడ్రూంల వద్ద చేగువేరా 96వ జయంతి కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేరా ప్రపంచంలో మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించి పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేఖంగా సోషలిస్ట్ వ్యవస్థను తీసుకురావడానికి యాత్ర నిర్వహించారని గుర్తుచేశారు. స్వయంగా డాక్టర్‌గా, జర్నలిస్టుగా, విమర్శకుడిగా,కవిగా, కమాండర్‌గా పరిపాలనదక్షుడిగా అనేక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. నేటి సమాజంలో యువత చేగువేరా చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1967అక్టోబర్9న సామ్రాజ్యశక్తులుచేగువేరాను కాల్చిచంపారని తెలి



చేగువేరా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పారు. దోపిడీ వ్యవస్థను కూల్చడానికిసాయుధపోరాటంనడిపిన మహావీరుడని కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు రాజ్‌కుమార్, కేవీపీఎస్ విష్ణువర్ధన్, రామాజంనేయులు, సంజయ్, శశికుమార్, కోట్ల శ్రీనివాసులు,నిజాంపాషా,భానుప్రసాద్ పాల్గొన్నారు.

## అరుణమ్మకు అభినందనల వెల్లువ

- సందడిగా మారిన ఆమె నివాసం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణకు అభినందనలు వెల్లువెత్తాయి.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసానికి శుక్రవారం ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చిశుభాకాంక్షలు తెలిపారు. బొకేలు అందజేసి శాలువాలు కప్పి, సీట్లు పంచిపెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.మహబూబ్‌నగర్ ఎంపీగా గెలుపొందిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి చేరుకున్న ఆమెకుపెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి రావ డంతో జిల్లా కేంద్రంలోని ఆమెనివాసం వద్ద సందడి నెలకొన్నది.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు:** మహబూబ్‌నగర్ ఎంపీగా గెలుపొందిన తర్వాత డీకే అరుణ అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరీ ఆలయంలో ఆమె శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాన దక్షిణ కాశీగా పిలువడే క్షేత్రంలో పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. జోగుళాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రార్థించారు. ఇటిక్యాల మండలం బీచుపల్లిలో ఇంటి దైవం ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. ఎన్నికల









ముందునాటి మొక్కులు తీర్చుకున్నారు. ఆంజనేయస్వామతి ఆశీస్సులతోనే తాను ఎంపీగా గెలుపొందానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అరుణమ్మకు ఆలయ అర్చకులు సాదరస్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి సన్మానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని జెడ్పీ గెస్ట్ హౌజ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఇంద్రయ్య, విజయభాస్కర్‌రెడ్డి, విజయనిర్మల,వెంకటేశ్వర్, రవీందర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాణం పోతేగాని పట్టించుకోరా..

- మియాపూర్ ఘటన నుంచి అయినా మేల్కోరా..
- కమిషనర్ సార్ స్పందించరా..
- జడ్చర్లలో విచ్చలవిడిగా శునకాల స్వైరవిహారం
- భయాందోళన చెందుతున్న తల్లిదండ్రులు



**జడ్చర్ల, జూన్ 14, ప్రభాతవార్త :** కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు..వీధి కుక్కల దాడిలో విద్యార్థికి గాయాలు ఇలాంటి వార్తలు నిత్యం వింటూనే ఉన్నాం..అయినా అధికారుల్లో చలనం లేదు..మూడురోజుల కిందట హైదరాబాద్‌లోని మియాపూర్ వద్ద కుక్కల దాడిలో ఆరేండ్ల బాలుడి మృత్యువాత పడ్డాడు. ఈఘటనతో అయినా అధికారుల్లో చలనం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కుక్కలు అనగానే ఇప్పుడు భయం పుట్టుకొస్తున్నది. జడ్చర్ల మున్సిపాలిటీలో శునకాలతో జనాలు ఇబ్బంది పడతున్నారు. పట్టణంలో పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. ఆడుకోవడానికి, కిరాణం దుకాణాలకు చిన్న పిల్లలను పంపడానికి సైతం భయపడుతున్నారు. ఇప్పటికే చాలాసార్లు కుక్కల దాడిలో గాయపడ్డ ఘటనలు ఉన్నాయి. అయితే చాలా వరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు చోటుచేసుకోలేదు. అయితే పిల్లల విషయంలో తల్లిదండ్రులు సైతం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల్లో కూడా రికార్డ్ అయింది. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను తరలించాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కుక్కల బెడదను తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ నార్లకంటి పాండు మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కల్వకుర్తి సగర సంఘం ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పడకంటి వివేకానంద, వావిలాల భీమయ్య, రాజు, విష్ణు, యాదయ్య, రాఘవేందర్, యాదగిరి, సురేష్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.